ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -133 | పేజీలు - 8 | వెల - 03/- | సోమవారం 25 ఆగస్టు 2025

# సముచిత గౌరవం ఇస్తాం

- సురవరం సుధాకర్ రెడ్డి పేరు చిరస్థాయిగా నిలిచేలా కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం: సీఎం రేవంత్ రెడ్డి
- సిపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి సీఎం రేవంత్ నివాళి
- సిద్ధాంతాలకు కట్టుబడిన గొప్ప నేత సురవరం అని కొనియాడిన ముఖ్యమంత్రి
- సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ
- మగ్దూం భవన్‌లో సీపీఐ జాతీయ నేతలతో సీఎం భేటీ, సేవలు స్మరణ



2లో.

# సురవరంకు రెడ్ సెల్యూట్

- నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం: సీఎం చంద్రబాబు
- సీపీఐ నేత సురవరం భౌతిక కాయానికి సీఎం చంద్రబాబు నివాళి
- హైదరాబాద్ మఖ్దూం భవన్‌లో పార్థివ దేహానికి పుష్పాంజలి
- ప్రజాహితం కోసం ఎన్నో పోరాటాలు కలిసి చేశామన్న చంద్రబాబు
- ఆయన మరణం తెలుగు వారికి తీరని లోటని వ్యాఖ్య
- సురవరం పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారని వెల్లడి



# ధరలు పెంచితే కఠిన చర్యలే!

## ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై చంద్రబాబు సీరియస్..

- ఎరువుల సరఫరా, ధరలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ధరలు పెంచే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి, యూరియా పక్కదారి పట్టకుండా చూడాలని సూచన
- క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని స్పష్టం
- ప్రైవేటుకు కోటా తగ్గించి, మార్క్‌ఫెడ్ ద్వారా సరఫరా పెంచాలని నిర్ణయం



**ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో ఎరువుల ధరలను కృత్రిమంగా పెంచి రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకూడదని, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం మోపాలని అన్నారు. ఆదివారం నాడు రాష్ట్రంలో ఎరువుల లభ్యత, సరఫరా పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతో పాటు వ్యవసాయ, విజిలెన్స్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలు,మిగతాది 2లో...



# నేడు రాహుల్‌తో కలిసి సిఎం రేవంత్ పాదయాత్ర

**హైదరాబాద్:ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):**
ఓట్ చోర్ .. గద్దీ చోడ్ పేరిట పాదయాత్ర చేపట్టిన ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్రలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీ వెళ్ళనున్నారు. ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ ఈ నెల 26న బీహార్‌లో పాదయాత్ర చేపట్టనున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాదయాత్రలో పాల్గొననున్నారు. అయితే ముఖ్యమంత్రి ముందుగానే ఢిల్లీకి వెళ్ళనున్నారు. బిసి రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి సోమవారం ఢిల్లీలో ప్రముఖ న్యాయనిపుణులతో చర్చించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా న్యాయ కోవిదులతో చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. రిజర్వేషన్లను సాధించే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదలగా ఉన్న సంగతి తెలిసిందే. చట్టపరంగా రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాకపోయినా, తమ కాంగ్రెస్ పార్టీ తరపున రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచనతో ఉన్నారు.



2లో.

# డీఆర్‌డీవో మరో ఘన విజయం

- ఆకాశంలో భారత్‌కు అభేద్య కవచం..
- భారత రక్షణ రంగంలో మరో కీలక మైలురాయి
- ఐఏడీడబ్ల్యూఎస్ తొలి ప్రయోగ పరీక్ష విజయవంతం
- ఒడిశా తీరంలో పరీక్షను నిర్వహించిన డీఆర్‌డీవో
- శత్రువుల నుంచి గగనతలానికి బహుళస్థాయి రక్షణ
- అభినందించిన మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# రాజీనామా చేసి గెలవండి

## పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

- పదవులకు రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని డిమాండ్
- 20 నెలల పాలనపై రేవంత్ రెడ్డి ప్రజాతీర్పు కోరాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వ అప్పులు, హైడ్రా ఆగడాలపై తీవ్ర విమర్శలు
- కేసీఆర్ పాలనలో హైదరాబాద్ అభివృద్ధిని గుర్తు చేసిన కేటీఆర్
- నాయకులు మోసం చేసినా కార్యకర్తలు పార్టీతోనే ఉన్నారని ప్రశంస



**హైదరాబాద్ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):**
బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మిగతాది 2లో...

# భారత్ కు జెలెన్ స్కీ



## కీవ్ పర్యటనలో జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించిన మోదీ

- ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా టూర్
- ఈ ఏడాది చివరిలో రష్యా ప్రెసిడెంట్ పుతిన్ కూడా భారత్ కు రాక

# గణేశ్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్

వినాయక చవితి వేళ తియ్యని కబురు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం



2లో.

# బాలకృష్ణకు అరుదైనగౌరవం..

- వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు
- ఈ ఘనత అందుకున్న తొలి భారతీయ నటుడిగా రికార్డ్
- ఆగస్టు 30న హైదరాబాద్‌లో ఘన సన్మాన కార్యక్రమం



2లో.

# సురవరంకు రెడ్ సెల్యూట్

## సీఎం రేవంత్ ,సీఎం చంద్రబాబు నివాళి

**హైదరాబాద్ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):**
సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం ప్రకటించారు. నిరుపేదలు, బహుజనుల పక్షాన నిలిచిన గొప్ప నేతను కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో ఉంచిన సురవరం సుధాకర్ రెడ్డి పార్థివదేహాన్ని ముఖ్యమంత్రి సందర్శించి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సీపీఐ జాతీయ నాయకులు డి. రాజా, కె. నారాయణ, కూనంనేని సాంబశివరావు, అజీజ్ పాషాతో మాట్లాడి సురవరం గారితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "సుధాకర్ రెడ్డి గారు విద్యార్థి దశ నుంచి జాతీయ రాజకీయాల వరకు ఒకే సిద్ధాంతంతో, నిరాడంబరంగా జీవించారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా ఏనాడూ అహంకారం దరిచేరనీయలేదు. పాలమూరు బిడ్డగా బూర్గుల, జైపాల్ రెడ్డిల కోవలో ఆయన జిల్లాకు ఎంతో పేరు తెచ్చారు," అని కొనియాడారు.

సురవరం ప్రతాప రెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టాలని గతంలో సుధాకర్ రెడ్డి కోరగానే తక్షణమే అమలు చేశామని సీఎం గుర్తుచేశారు. "విలువలతో కూడిన నాయకులను గౌరవించుకోవడంలో మా ప్రభుత్వం ముందుంటుంది. కొండా లక్ష్మణ్ బాపూజీ, చాకలి



ఐలమ్మ, గద్దర్, జైపాల్ రెడ్డిల పేర్లను చిరస్థాయిగా నిలిపాం. అదే విధంగా సుధాకర్ రెడ్డి గారిని కూడా శాశ్వతంగా గుర్తుంచుకునేలా సముచిత నిర్ణయం తీసుకుంటాం," అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తన సంతాప సందేశాన్ని పంపినట్లు సీఎం తెలిపారు.

### నేనంటే సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అభిమానం: సీఎం చంద్రబాబు

సీపీఐ సీనియర్ నేత సురవరం సుధాకర్ రెడ్డితో తనకు ఎంతో కాలంగా రాజకీయ అనుబంధం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటాలు మరువలేనివని కొనియాడారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌లో ఉంచిన సురవరం పార్థివ దేహానికి చంద్రబాబు పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం ఆయనతో తనకున్న జ్ఞాపకాలను అక్కడి నేతలతో పంచుకున్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకోసం సీపీఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి పోరాడారని చంద్రబాబు అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం, దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు.

"సురవరంతో నాకు సుదీర్ఘ రాజకీయ అనుబంధం ఉంది. సుధాకర్ రెడ్డి, నేను కలిసి ఎన్నో రాజకీయ పోరాటాలు చేశాం. నిత్యం ప్రజాహితం కోసం కలిసి పోరాడాం. ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజలకు సేవలందించారు. సుధాకర్ రెడ్డి నన్ను ప్రత్యేకంగా అభిమానించేవారు. నేను చేసే పనుల్ని, కార్యక్రమాల్ని అభినందించి ప్రోత్సహించేవారు. ఆయన సేవల్నీ, పోరాటాలను నా జీవితంలో ఎప్పుడూ మర్చిపోలేను. సుధాకర్ రెడ్డి చనిపోయినా పోరాట వారసత్వాన్ని మనకు ఇచ్చిపోయారు. సుధాకర్ రెడ్డి మరణం సీపీఐతో పాటు, తెలుగు వారికి తీరని లోటు. ఆయన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా" అని సీఎం చంద్రబాబు అన్నారు.

# రాజీనామా చేసి గెలవండి

**(మొదటి పేజీ తరువాయి)**
ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు. గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్



గుర్తుచేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యేతో సహా పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణలో మరో నాలుగు రోజులపాటు వర్షాలు

### పశ్చిమ మధ్య, దక్షిణ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం.. తుఫానుగా మారే అవకాశం



హైదరాబాద్: పశ్చిమ మధ్య, దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని, ఇది సోమవారం నాటికి తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 26వ తేదీ నాటికి బంగ్లాదేశ్, పశ్చిమ బెంగాల్ తీరానికి తుఫాన్ చేరుకుంటుందని పేర్కొంది. బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయని వాతావరణ కేంద్రం వివరించింది. సోమవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో మూడు రోజులు పలు జిల్లాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

# బిసి బిల్లు విషయాన్ని పరిశీలిస్తా: అమిత్ షా



**ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):**
బిసి రిజర్వేషన్ల బిల్లు విషయాన్ని తాను పరిశీలిస్తానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు హామీ ఇచ్చారు. ఆదివారం ఢిల్లీలో ఏర్పాటైన స్పీకర్ల సదస్సును కేంద్ర మంత్రి అమిత్ షా ప్రారంభించారు. తేనేటి విందు విరామం సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కేంద్ర మంత్రి అమిత్ షాను కలిసి బిసి రిజర్వేషన్ల బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి మీకు పంపించడం జరిగిందని చెప్పినట్లు సమాచారం. బిసి రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపేలా చూడాలని ఆయన కోరినట్లు తెలిసింది. ఈ విషయమై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గతంలో మిమ్మల్ని కలిసి కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అందుకు కేంద్ర మంత్రి అమిత్ షా స్పందిస్తూ తాను పరిశీలిస్తానని చెప్పినట్లు తెలిసింది.

# ధరలు పెంచితే కఠిన చర్యలే!

**(మొదటి పేజీ తరువాయి)**
సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్న సీఎం, యూరియాను వ్యవసాయేతర పనులకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎరువులను పక్కదారి పట్టిస్తే, వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని తేల్చిచెప్పారు. క్షేత్రస్థాయిలో విజిలెన్స్ తనిఖీలను ముమ్మరం చేసి, ఎప్పటికప్పుడు యూరియా నిల్వలను పర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రైవేటు డీలర్లకు కేటాయింపులు తగ్గించి, ప్రభుత్వ రంగ సంస్థ అయిన మార్క్‌ఫెడ్ ద్వారా ఎరువుల సరఫరాను గణనీయంగా పెంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన పునరుద్ఘాటించారు.

# గణేశ్ మండపాలకు, దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్

### వినాయక చవితి వేళ తియ్యని కబురు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణలో పండుగ వాతావరణం నెలకొంటున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ నిర్వాహకులకు ఒక తీపికబురు అందించింది. వినాయక చవితి, దసరా నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసే గణేశ్, దుర్గామాత మండపాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని, అయితే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి ముందస్తు అనుమతి పొంది ఉండాలని స్పష్టం చేసింది.

ఈ నెల 27వ తేదీ నుంచి గణేశ్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో ప్రభుత్వ నిర్ణయంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రాజధాని హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో మండపాల ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్యంగా, తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహ నిర్మాణ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను ప్రకటించడంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు వీలు కలుగుతుందని భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో మండపాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది.

# డీఆర్‌డీవో మరో ఘన విజయం

- **ఐఏడీడబ్ల్యూఎస్ తొలి ప్రయోగ పరీక్ష విజయవంతం**

**ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):**
భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) తన అమ్ములపొదిలో మరో శక్తిమంతమైన అస్త్రాన్ని చేర్చింది. దేశ రక్షణ సామర్థ్యాలను కొత్త శిఖరాలకు చేర్చే క్రమంలో శనివారం ఒడిశా తీరంలో ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) తొలి ప్రయోగ పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు. ఈ చారిత్రాత్మక విజయంపై డీఆర్‌డీవో శాస్త్రవేత్తలను, భారత సాయుధ దళాలను, పారిశ్రామిక వర్గాలను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. "ఐఏడీడబ్ల్యూఎస్ విజయవంతమైన అభివృద్ధికి కృషి చేసిన డీఆర్‌డీవో, సాయుధ దళాలు, పరిశ్రమలకు నా అభినందనలు. ఈ ప్రత్యేకమైన ప్రయోగ పరీక్ష మన దేశ బహుళస్థాయి గగనతల రక్షణ సామర్థ్యాన్ని రుజువు చేసింది. శత్రువుల వైమానిక దాడుల నుంచి దేశంలోని కీలక ప్రాంతాలకు, ముఖ్యమైన సంస్థలకు ఇది మరింత పటిష్ఠమైన రక్షణ కల్పిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డిఫెన్స్ వెపన్ సిస్టమ్ (ఐఏడీడబ్ల్యూఎస్) అనేది ఒకే వ్యవస్థ కాదు. ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బహుళస్థాయి రక్షణ వ్యవస్థ. ఇందులో క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (క్యూఆర్‌శామ్), అడ్వాన్స్‌డ్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (వీషోరాడ్స్) క్షిపణులతో పాటు అధిక శక్తివంతమైన లేజర్ ఆధారిత డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్ (డీఈడబ్ల్యూ) కూడా ఉన్నాయి. ఈ వ్యవస్థలన్నీ కలిసి భారత గగనతలానికి ఒక అభేద్యమైన రక్షణ కవచంగా పనిచేస్తాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# బాలకృష్ణకు అరుదైన అంతర్జాతీయ గౌరవం.. తొలి భారతీయ నటుడిగా రికార్డ్

### వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ నుంచి గోల్డ్ ఎడిషన్ గుర్తింపు



**హైదరాబాద్ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):**
నటసింహం నందమూరి బాలకృష్ణ తన సుదీర్ఘ సినీ ప్రస్థానంలో ఒక అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని అందుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో కథానాయకుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, బ్రిటన్ కు చెందిన ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ఆయనకు 'గోల్డ్ ఎడిషన్ రికగ్నిషన్' పురస్కారాన్ని ప్రకటించింది. ఈ మైలురాయిని చేరుకుని, ఈ గౌరవాన్ని పొందిన తొలి భారతీయ నటుడిగా బాలకృష్ణ చరిత్ర సృష్టించారు. యాభై ఏళ్ల పాటు హీరోగా కొనసాగడం అనేది భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అరుదైన విషయం. ఈ విశేషమైన ఘనతను గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, బాలకృష్ణ సినీ ప్రయాణాన్ని ప్రశంసిస్తూ ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని ఆగస్టు 30వ తేదీన హైదరాబాద్‌లో ఒక భారీ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వేడుకలో బాలకృష్ణకు అధికారికంగా పురస్కారాన్ని అందజేయనున్నారు. ఈ వార్త తెలియగానే ఆయన అభిమానులు సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భారత్ కు జెలెన్ స్కీ

### కీవ్ పర్యటనలో జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించిన మోదీ

**ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపర్చుకోవడమే లక్ష్యంగా టూర్**

**ఈ ఏడాది చివరిలో రష్యా ప్రెసిడెంట్ పుతిన్ కూడా భారత్ కు రాక**

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ త్వరలో భారత్ లో పర్యటించనున్నట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య సంబంధాలను మెరుగు పర్చుకోవడమే ఈ పర్యటన ఉద్దేశమని ఉక్రెయిన్ రాయబారి ఒలెక్సాండర్ పోలిష్ చుక్ తెలిపారు. జెలెన్ స్కీ పర్యటనకు సంబంధించి తేదీలను ఖరారు చేయడంపై కసరత్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గతేడాది ఆగస్టులో కీవ్ ను సందర్శించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని భారత్ కు ఆహ్వానించారు.

ఉక్రెయిన్‌లో శాంతి కోసం ప్రధాని మోదీ ఒత్తిడి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ఉక్రెయిన్, రష్యా మధ్య శాంతి కోసం వాదిస్తూ "ఇది యుద్ధ యుగం కాదు" అని నొక్కి చెప్పారు. పుతిన్, జెలెన్ స్కీలతో టెలిఫోన్ సంభాషణలు జరిపారు. భారతదేశం రెండు దేశాల మధ్య శాంతిని కోరుకుంటుందని వెల్లడించారు. మరోవైపు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా ఈ ఏడాది చివరలో భారత్ కు రానున్నారు.

# సెప్టెంబర్ మొదటివారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

### సీఎం పర్యటన కోసం స్థల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 24,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సెప్టెంబర్ మొదటివారంలో జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్థల పరిశీలన చేశారు.ముందుగా ఆదివారం సాయంత్రం అనంతపురం రూరల్ మండలంలోని కందుకూరు వద్ద (అనంతపురం - కదిరి జాతీయ రహదారి పక్కన), అనంతరం అనంతపురం - బెంగళూరు జాతీయ రహదారి పక్కన రాప్తాడు మండలంలోని ఎంఐజి లేఅవుట్ వద్ద ఉన్న స్థలాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు.

అనంతరం గార్లదిన్నె మండలంలోని కనుంపల్లి గ్రామం (అనంతపురం - హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన) వద్దనున్న స్థలాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరిశీలించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనే వీలుగా అనంతపురం పట్టణానికి దగ్గరలో మరికొన్ని చోట్ల అవసరమైన స్థలాన్ని పరిశీలించాలని ఆర్డీఓని, తహసీల్దార్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ట్రాఫిక్ వచ్చి వెళ్లేందుకు వీలుగా వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లను పిలిపించి సంబంధిత స్థలాల స్కెచ్ లను సిద్ధం చేసి పంపాంచాలని సూచించారు. త్వరితగతిన స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు, డీఎస్పీ వెంకటేశులు, అనంతపురం, అనంతపురం రూరల్, గార్లదిన్నె మండలాల తహసిల్దార్లు హరికుమార్, మోహన్ రావు, ఈరమ్మ, ఎస్సై విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్ కు 1 కోటి 86 లక్షలు కుచ్చుటోపీ




FIRST INFORMATION REPORT

f) Passport No ___ Date of Issue ___ Place of Issue ___
g) Occupation Business Mobile No : 9703255346
h) Address House No D.No.401 Area/Mandal Ananthapuramu Town Street/Village Aravinda Nagar
City/District Ananthapuram State Andhra Pradesh PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
1

**అనంతపురం క్రైమ్, ఆగస్టు 24,(రిపబ్లిక్ న్యూస్)** నగరంలోని రాంనగర్ శరత్ కు అట్లాంటా అమెరికాలో నివాసమున్న గుంటిపల్లి సురేంద్రబాబు 1 కోటి 86 లక్షల రూపాయలను మోసం చేశాడు.నమ్మించి కోట్ల రూపాయలకు కుచ్చుటోపి పెట్టాడు.4 కోట్లకు పైగా ఉన్న ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాను. 2 కోట్ల రూపాయలను ఇచ్చి మిగతా మొత్తాన్ని ఇవ్వకుండా గుంటిపల్లి సురేంద్రబాబు తనను ఆర్థిక ఇబ్బందులకు గురి చేశాడు. రాంనగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ ఎదురుగా ఉన్న ఒక పాత ఇంటి నిర్మాణం కోసం ఒప్పందం చేసుకున్నాడు. ఒప్పందం చేసుకున్న శరత్ ఏ అగ్రిమెంట్ లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టాడు. తన స్నేహితుడు మహేష్ కు గుంటిపల్లి సురేంద్రబాబు వరుస బంధువు. సందర్భంగా నగరంలోని రాంనగర్ కు చెందిన శరత్ తన నివాసంలో ఆదివారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ రాంనగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ ఎదురుగా ఉన్నఒక పాత ఇంటిని నిర్మాణం చేయాలని స్నేహితుడు మహేష్ ద్వారా ఒక ఆఫర్ వచ్చిందన్నారు. స్నేహితుడు మహేష్ ను నమ్మి బిల్డర్ శరత్ ఒక బిల్డింగ్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. 4 కోట్ల రూపాయలకు పైగా బిల్డింగ్ నిర్మాణాన్ని ఒప్పందం ప్రకారం నిర్మించానన్నారు. అయితే ఏ అగ్రిమెంటు లేకుండా ఆ బిల్డింగ్ ను నిర్మించడం వల్ల తనకు ఆర్థిక నష్టమే జరిగిందని మండిపడ్డారు. ఇప్పటికి సురేంద్రబాబు తనకు 2 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందన్నారు. మిగతా 1 కోటి 86 లక్షల చెల్లించకుండా తమను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని దీంతో వెల్డర్స్ దగ్గర నుంచి తీసుకొచ్చిన మెటీరియల్స్ కు నేను డబ్బు ఇవ్వనందుకు నా ఇంటి దగ్గరకు బిల్డర్స్ రావడంతో అవమానపాలై సూసైడ్ చేసుకునేంత వరకు వెళ్లడం జరిగిందని దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో తన కుటుంబం ఏమైపోతుందోనని శరత్ ఆందోళన చెందుతున్నానన్నారు. మహేష్ ద్వారా పరిచయమైన గుంటిపల్లి సురేంద్ర బాబు అమెరికా అట్లాంటాలో గత 25 సంవత్సరాలుగా సెటిల్ అయ్యారు. ఒక బిల్డింగ్ నిర్మాణం చేయాలని బిల్డర్ శరత్ కు ఆఫర్ వచ్చిందన్నారు. వాటి మేరకు ఇంటీరియల్ డిజైనర్ గా 12 సంవత్సరాలు అనుభవమున్న శరత్ స్నేహితుడు మహేష్ ద్వారా గుంటిపల్లి సురేంద్రబాబుకి ఏ అగ్రిమెంటు లేకోకుండా బిల్డింగ్ మొత్తం నిర్మాణం చేసి ఇవ్వడం జరిగిందన్నారు. సెంట్రల్ ఏసి, హోమ్ థియేటర్, బార్ ఇలా వివిధ రకాల నిర్మాణాలు చేపట్టారు. అందులో భాగంగానే లైట్లు, ఫ్యాన్ లు, ఫ్రిడ్జ్, సెంట్రల్ ఏసీలు మొదలైనవి కూడా తనతోనే తెప్పించారన్నారు. అనంతరం ప్రతిరోజు 50 మంది కూలీలతో పనిచేసి దాదాపు 13 నెలల కాలంలోనే బిల్డింగ్ నిర్మాణం చేపట్టి సురేంద్రబాబు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఈ బిల్డింగ్ నిర్మాణం వేరే వారు అయితే దాదాపు రెండు సంవత్సరాల పైబడి నిర్మాణం చేసేవారన్నారు. తాము సురేంద్ర బాబును నమ్మి రాత్రింబవళ్ళు కష్టపడి నిద్రలేని రాత్రులు గడిపి ఇంటి నిర్మాణం చేసి సకాలంలో ఇంటి ఓపెనింగ్ చేసుకునేందుకు కృషి చేసిన కూడా సురేంద్రబాబు 1 కోటి 86 లక్షల రూపాయలను ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తనకు 15 సంవత్సరాల గల చిన్న బాబు ఉన్నాడని తన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని నాకు ఆత్మహత్యే శరణమని ఆవేదన వ్యక్తం చేశారు. స్నేహితుడిని నమ్మి తాను అప్పుల్లో కూరుకుపోయానని తెలిపారు. కష్టపడి పనిచేసే సకాలంలో బిల్డింగ్ నిర్మాణం చేపట్టి అందజేసిన నాకు సురేంద్రబాబు మోసం చేయడాన్ని జీర్ణించుకోలేక చనిపోవాలని అనుకున్నానన్నారు.సురేంద్రబాబు నన్ను మోసం చేసి అట్లాంటా అమెరికాకు వెళ్లిపోయారన్నారు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని వస్తుందని అందుకోసం గ్రీవెన్స్ లో సురేంద్రబాబు పై కంప్లైంట్ చేయడం జరిగిందన్నారు.కంప్లైంట్ మేరకు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదయిందన్నారు. బిల్డింగ్ నిర్మాణం వ్యవహారం మొత్తం ఫోన్లో జరిగిందన్నారు. ఎప్పుడు డబ్బులు కావాలన్నా రెండు మూడు లక్షలు పంపించే వారన్నారు. ఆ నమ్మకంతోనే సురేంద్రబాబు అడిగిన వాటిని ఒప్పుకొని ఆయన స్టాండర్డ్ తగ్గట్టుగా బిల్డింగ్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. బెంగళూరులో హెచ్ ఎమ్ జీ చాలా పెద్ద ఫ్యాక్టరీ అందులోంచి హానెక్స్ మార్బుల్ సెలెక్ట్ చేసి తీసుకురావడం జరిగింది. సురేంద్రబాబు ఇంటి ప్రారంభోత్సవానికి 6 మంది ఎమ్మెల్యేలు 2 ఎంపీలతో గ్రాండ్ ఓపెనింగ్ జరిగిందన్నారు. అలాంటి సందర్భంలో ఏ అనుమానం రాకుండా మమ్మల్ని మెయింటైన్ చేశాడని ఇల్లు ఓపెనింగ్ తర్వాత ఆయన అట్లాంటా అమెరికాకు వెళ్లిపోయాడని ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోందని తెలిపారు. తన స్నేహితుడు ద్వారా పరిచయమైన వ్యక్తిని నమ్మి ఒక పాత ఇంటిని నిర్మాణం చేసి ఓపెనింగ్ కి తాళం అందజేసిన నాకు 1 కోటి 86 లక్షల రూపాయలను ఇవ్వకుండా కుచ్చుటోపి పెట్టాడని మండిపడ్డాడు. జిల్లా ఎస్పీ చొరవతో నాల్గవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ చొరవతో బిల్డర్ శరత్ కు ఎంతవరకు న్యాయం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# ఎన్టీఆర్ అభిమానులపై లాఠీచార్జ్ అరెస్ట్





**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):** ఎన్టీఆర్ పై అతని తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలుగుదేశం పార్టీ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బహిరంగ క్షమాపణలు చెప్పాలంటూ ఇచ్చిన గడువు ముగియడంతో దగ్గుపాటి ఆఫీసును ఎన్టీఆర్ అభిమానులు ముట్టడించారు. అనంతపురంలో హై టెన్షన్ నెలకొంది. ఎన్టీఆర్ అభిమానులని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

అత్యంత హేయమైన వ్యాఖలు చేసిన దగ్గపాటి ప్రసాద్ 48 గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ ఆయన్ని తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలంటూ ఎన్టీఆర్ అభిమానులు అల్టిమేట్ జారీ చేశారు. 48 గంటలు గడువు ముగియడంతో ఎన్టీఆర్ అభిమానులు ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో క్యాంప్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది ఫ్యాన్స్ భారీగా తరలివచ్చే ప్రమాదం ఉందని గ్రహించిన పోలీసులు ముందస్తుగా క్యాంపు కార్యాలయం దగ్గర భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బరిగేడ్లు,చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశారు అయినప్పటికీ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తగ్గలేదు. క్యాంప్ ఆఫీస్ వైపుకు దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. కొంతమంది అభిమానులను అదుపులోకి తీసుకున్నారు ఈ క్రమంలో పోలీసులు జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల మధ్య వాగ్వాదం జరిగింది. బహిరంగ క్షమాపణ చెప్పాలంటూ ఎమ్మెల్యే దగ్గుపాటికి వ్యతిరేకంగా జూనియర్ ఎన్ టి ఆర్ ఫ్యాన్స్ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వార్-2 సినిమా సందర్భంగా దగ్గుపాటి జూనియర్ ఎన్టీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అనంతలో వార్ -2 సినిమా ఎలా ఆడుతుందో చూస్తానన్నట్లు దగ్గుపాటి హెచ్చరించారు. దగ్గుపాటి మాట్లాడిన ఆడియో టేపులు కలకలంరేపాయి. ఈ వ్యవహారంపై స్పందిస్తూ దగ్గుపాటి తనకు సంబంధం లేదని ప్రకటించుకున్నారు. దీంతో అభిమానులు రగిలిపోయారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి దగ్గుపాటి కార్యాలయానికి ఎన్టీఆర్ అభిమానులు వస్తారని అప్పటికీ దగ్గుబాటి ప్రసాద్ స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై అనంతపురం పోలీసులు లాఠీచార్జి చేసి అరెస్టు చేశారు. దీంతో అనంతపురంలో హై టెన్షన్ నెలకొంది.




# "నా మేనత్త కూతురే"
# న్యూ ఆల్బమ్ సాంగ్ రిలీజ్



**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):** రాయలసీమ కుర్రాడు డాన్స్ మాస్టర్ దాసరి బాలు" నా మేనత్త కూతురే" అనే ఆల్బమ్ సాంగ్ ను ఎన్ మాక్స్ లో ఆదివార ఉదయం 9 గంటలకు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జి.ఎం. సుబ్బారెడ్డి, సిఈఓ ప్రతాప్ రెడ్డి, ఏ జి ఎమ్, అనంతపురం డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ మురళీకృష్ణ, డాన్స్ మాస్టర్ రమేష్ కుమార్ విచ్చేసి వీడియో సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురంలో కళలకు లోటులేదని ఎవరైనా కృషి చేస్తే విజయం సాధిస్తారని తెలిపారు. అనంతరం డాన్స్ మాస్టర్ దాసరిబాలు మట్టిలో మాణిక్యమని నిరూపించారన్నారు. బాలు తీసినటువంటి నా మేనత్త కూతురే ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్ చాలా అద్భుతంగా ఉందని సినిమా సాంగ్స్ కి తీసిపోదని వారు ప్రశంసించారు. ఇలాంటి కళాకారులు జిల్లాలో ఎందరో ఉన్నారని వారి టాలెంట్ బయటకు వస్తే మన జిల్లాకు మంచి పేరు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్స్ చిదరపాడు రమేష్, దాసరి జోష్ణ, సినిమాటోగ్రఫీ - ఎమ్.డి అబ్బు,మ్యూజిక్-అరుణ్ కిస్, సింగర్-రాజు, ఎడిటింగ్- దుర్గ తమ్మినేని, అసిస్టెంట్ కొరియోగ్రఫీ- కార్తీక్, అసిస్టెంట్ డైరెక్టర్- ఉదయ్ కుమార్, లిరిక్స్- రాజశేఖర్ మేకల, ఆర్డర్ డైరెక్టర్- లక్కీ, జగదీష్, డి ఐ -ఐర్థి స్టూడియో,డాన్స్ మాస్టర్స్ తిరుపాల్, సురేంద్ర, విక్కీ, దుర్గా, ఆది, లూయిస్ డాగురె అసోసియేషన్ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు మాజీ ప్రెసిడెంట్ జయ చంద్ర మిత్రబృందం తరిమెల రాజు, తిప్పే స్వామి, యాంకర్ రమేష్ తదితరులు పాల్గొన్నారుద

# అదరహో... నీ అభిరుచి





**తాండూరు ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)** ప్రతి ఒక్కరూ పాస్టర్ ఆఫ్ ప్యారిస్ కు దూరంగా ఉండి మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని పర్యావరణ పరిరక్షణ కు దోహదపడాలని వాసవి మహిళా సంఘం అధ్యక్షురాలు కోత్రికా నాగలక్ష్మి అన్నారు. ఆదివారం తన ఇంట్లో రానున్న వినాయక చవితి పండగ సందర్భంగా నాగలక్ష్మి స్వతగా మట్టితో వినాయక విగ్రహాన్ని తయారుచేసి ముస్తాబు చేస్తుంది. ఇందులో భాగంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ... తనకు ఇష్టమైన అభిరుచిలో భాగంగా మట్టి వినాయకుని రూపకల్పన చేయడం జరిగింది అని తెలిపారు. చిన్ననాటి నుంచి పెయింటింగ్, డ్రాయింగ్ అంటె చాలా ఇష్టమని తెలిపారు. అది రీతిలో తన ఇంట్లో వినాయక చవితి రోజు ఏర్పాటు చేసే వినాయక విగ్రహం కోసం స్వతగా వినాయక విగ్రహాన్ని తయారు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కు దూరంగా ఉండి మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజలు చేయాలని తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడతామని అన్నారు.

# సెప్టెంబర్ 01,న కోరుట్లకు "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ రాక

### వృద్ధుల, వికలాంగుల, బీడీ కార్మికుల మహాగర్జన సన్నాహక సదస్సు విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్ పెల్లి లక్ష్మణ్



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 24 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలో నిర్వహించే వృద్ధుల, వికలాంగుల, వితంతువుల, చేయూత పింఛనుదారుల, బీడీ కార్మికుల, "సన్నాహక సదస్సు"ను విజయవంతం చేయాలని ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని చింతల వాడ బి.సీ. కాలనీలో ఆదివారం వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో సమావేశం నిర్వహించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో సెప్టెంబర్ 01,న ఆసరా పెన్షన్లు పెంపు కొరకు కోరుట్ల, నియోజకవర్గ స్థాయి వృద్ధుల,వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు" కు ముఖ్య అతిథిగా "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులు వితంతుల వికలాంగులతో సన్నాహక సమావేశం నిర్వహిస్తారని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టు పెల్లి లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6,000/-, ఇతర ఆసరా పెన్షన్లు 4,000/-, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15,000/-,లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటై 20 నెలలు గడుస్తున్న వృద్ధులను, వితంతులను, వికలాంగులను, ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో, సంస్థలలో చట్టప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4, శాతం ఉద్యోగాల భర్తీ చేయాలని, వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10, లోపు సవరించాలని, ఎస్.ఆర్.డి జి.ఓ.ను తక్షణమే ఇవ్వాలని, డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4, శాతం రిజర్వేషన్ కల్పించాలలని, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి లక్ష్మి, గంధం గంగమని, నూనె లక్ష్మి, లక్ష్మి, టేకు సంధ్య, పాటే సారమ్మ, గుడిసెల పద్మ, రాధ, సుమలత, శోభ, మానస, కావ్య, పద్మ, మౌనిక, అనిత, విజయలక్ష్మి, స్వరూప, తిరుమల, రాధ, జ్యోతి సోనియా, సుజాత, దివ్య, చందన, మల్లవ్వ, అనిత, గట్ల సాయి ప్రసాద్, సిద్ది సురేష్, ఫిరోజ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
సోమవారం 25 ఆగస్టు 2025

# బాధితులకు 12,00,000/- (పన్నెండు లక్షల రూపాయల)

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు24 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్య సమస్యలతో ఆస్పత్రులలో చికిత్స పొందిన అనంతరం వచ్చిన వైద్య ఖర్చులను భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాధితుల తరఫున సిఫార్సులు చేసి ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించగా, ప్రభుత్వం మొత్తం ?12,00,000/- (పన్నెండు లక్షల రూపాయలు) మంజూరు చేసింది. ఈ చెక్కు లను 23.08.2025 శనివారం రాత్రి వత్సవాయి గ్రామంలోని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఇంటి వద్ద ఎమ్మెల్యే స్వయంగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. పేద, మధ్యతరగతి ప్రజలకు అనారోగ్య సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ పెద్ద భరోసా. జగ్గయ్యపేటనియోజకవర్గంలోని ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా నేను నిరంతరం కృషి చేస్తాను" అన్నారు. అలాగే, కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రస్తావిస్తూ, ఎవరూ ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరికి సాయం అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా పెన్షన్ మంజూరు చేస్తాం

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు24 (రిపబ్లిక్ న్యూస్)** ఇటీవల ప్రభుత్వ అధికారులు చేపట్టిన రీ-వెరిఫికేషన్లో జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన కొంతమంది అర్హుల పెన్షన్లు పొరపాటున రద్దు అయిన విషయాన్ని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఇప్పటికే రద్దైన పెన్షన్లకు సంబంధించిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు వంటి అర్హుల పెన్షన్ తొలగించబడితే వారు స్థానిక ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్ వద్ద వెంటనే దరఖాస్తు చేసుకుంటే మళ్లీ పెన్షన్ మంజూరు అవుతుందని స్పష్టం చేశారు.వైసీపీ పాలనలో నకిలీ సర్టిఫికెట్ల ఆధారంగా అనేక ఫేక్ పెన్షన్లు మంజూరైనందున ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈ రీ-వెరిఫికేషన్ చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. అయితే, అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.ఎవరూ ఆందోళన చెందవద్దు అర్హులందరికీ ప్రతినెలా పెన్షన్ తప్పకుండా అందుతుంది" అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య హామీ ఇచ్చారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న బొండా ఉమామహేశ్వరావు







**విజయవాడ ప్రతినిధి, ఆగస్టు24 (రిపబ్లిక్ న్యూస్)**
ఆదివారం ఉదయం సెంట్రల్ నియోజకవర్గంలోని 29,58,61, 63వ డివిజన్ ల నందుఏర్పాటు చేసిన "శ్రీ శ్రీ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి దివ్య ఆరాధన మహోత్సవము కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరావు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భం గా బొండా ఉమ మాట్లాడుతూ "భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ దివ్య ఆరాధన మహోత్సవం అందరికీ మంచి చేకూరుస్తుంది అని, స్వామివారి ఆశీస్సులతో సెంట్రల్ నియోజకవర్గ ప్రజలంద రూ సుఖ సంతోషాలతో ఉండా లని ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్ర మాలు మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడానికి దోహదపడతాయి అని, కార్యక్రమ నిర్వాహకులకు నా అభినందనలు" అని %చీణూ% కూటమి ప్రభుత్వం దేవాలయా ల అభివృద్ధికి కట్టుబడి ఉంది అని, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ, ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలపడేలా అన్ని దేవాలయాల్లో కార్యక్రమాలు నిర్వహించేలా కృషి చేస్తున్నాం అని, దేవాలయాలు కేవలం పూజాకేంద్రాలు మాత్రమే కాకుండా, సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చే పవిత్ర స్థలాలుగా తీర్చి దిద్దుతున్నామని. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని ప్రతి దేవాలయం అభివృద్ధి చెందేలా తాను నిరంతరం కృషి చేస్తాను అని, భక్తుల విశ్వాసం మరింత బలపడేలా, ఆధ్యాత్మిక తకు ప్రాధాన్యం ఇచ్చేలా %చీణూ% కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంజనేయ శర్మ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు24 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట మండలం, ధర్మవరప్పాడు తండా గ్రామానికి చెందిన ఆంజనేయ శర్మ నూతన గృహప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొని, వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను.

## విజయవాడ పార్లమెంట్ పరిధిలో విస్తృత స్థాయి సమావేశం.



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు24 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ పార్లమెంటు పరిధిలో ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నెట్టం రఘురామ్, ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య, బుద్దా వెంకన్న, కొలికపూడి శ్రీనివాసరావు, గద్దె రామ్మోహనరావు పరిశీలకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు, సాధికార అనుబంధ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి అన్నదాన పూజ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, ఆగస్టు24 (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం నందు శ్రావణ మాసం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు అప్పన్న మణి కుమార్, కొత్తా రమేష్, ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్తా పురుషోత్తం, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్ర, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## సమత క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, ఆగస్టు24 (రిపబ్లిక్ న్యూస్)** ఆదివారం నాడు నందిగామ పట్టణం సీఎస్ఐ చర్చి ఆవరణ లో ఏర్పాటుచేసిన సమత క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కూటమినేతలతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

## షేక్ మహమ్మద్ ఖాసిం కు నివాళులర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)** కంచికచర్ల మండలం మొగులూరు గ్రామంలో షేక్ మొహమ్మద్ ఖాసిం ఈరోజు ఉదయం అనారోగ్యంతో మరణించినారు, సమాచారం తెలుసుకున్న నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి భౌతిక ప్రాయానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఈ నెల 25వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, ఆగస్టు24 (రిపబ్లిక్ న్యూస్),**
ఈ నెల 25 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.
అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## సూదుల సోమశేఖరరావు బౌతిక కాయనికి నివాళి అర్పించిన మొండితోక జగన్మోహనరావు





**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, ఆగస్టు24 (రిపబ్లిక్ న్యూస్):** కంచికచర్ల పట్టణంలో పట్టణ ప్రముఖులు సూదుల సోమశేఖర్ రావు ఈ రోజు అనారోగ్యంతో మరణించారు, సమాచారం తెలుసుకున్న నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ జగన్మోహనరావు కంచికచర్ల పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్ళి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# నగరంలో త్రిబాణదారి బార్బరిక్ చిత్ర యూనిట్ సందడి




**విజయవాడ ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ నగరంలో త్రిబాణదారి బార్బరిక్ చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఆదివారం గాంధీనగర్ లోని రాజు యువరాజు థియేటర్లో ప్రీమియర్ షో ఏర్పాటు చేశారు. ప్రీమియర్ షోకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ యాంకర్ నటి ఉదయభాను మాట్లాడుతూ త్రిబాణధారి బార్బరిక్ చిత్రం ప్రేక్షకుల్లో బజ్ క్రియేట్ చేస్తోందని తెలిపారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 29వ తేదీన ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుందని అయితే ముందుగానే చిత్రానికి సంబంధించిన ప్రీమియర్ షోలు ఏర్పాటు చేసి ప్రేక్షకుల నుంచి స్పందన తెలుసుకుంటున్నా మన్నారు. చూసిన ప్రతి ఒక్కరూ ఈ చిత్రం బాగుందని ప్రశంసలు ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సినిమాలో సత్యరాజ్ నటన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ప్రతి సన్నివేశం ఉత్కంఠ భరితంగా ఉంటుందని కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించవచ్చని ఆమె తెలియజేశారు. అనంతరం నటుడు సత్యం రాజేష్ మాట్లాడుతూ త్రిబాణదారి బార్బరిక్ చిత్రం ప్రమోషన్స్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. చిత్రానికి సంబంధించి ప్రీమియర్ షోలకు కూడా ప్రేక్షకులు తరలివచ్చి వీక్షించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఓ క్రైమ్ కిల్లర్ కథకు మైథాలజీ టచ్ యాడ్ చేస్తూ మోహన్ శ్రీవత్స అద్భుతంగా తీశారని ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక మధురానుభూతిని కలిగిస్తుందని చెప్పారు. దర్శకుడు మోహన్ శ్రీవత్స మాట్లాడుతూ త్రిబాణదారి బార్బరిక్ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందని ఆయన తెలియజేశారు. ప్రీమియర్ షో ని చూసిన ప్రేక్షకులు తమన అభినందించటం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో నిర్మాత విజయపాల్ రెడ్డి, నటులు మేఘన, క్రాంతి కిరణ్ పాల్గొన్నారు.

## శ్రీరాంపురం గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీ గొల్ల మారమ్మ అమ్మవారి పసర్ల పండగ





**కాకినాడ జిల్లా ప్రతినిధి ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం శ్రీరాంపురం గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో తరతరాల నుండి వస్తున్న శ్రీ గొల్ల మారమ్మ అమ్మవారి పసర్ల పండగ అంగరంగ వైభవంగా జరిగింది గ్రామంలో ప్రతి కుటుంబం నుండి ఆడపడుచులు అందరూ అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన చోడి అంబలి నైవేద్యంగా చేసుకుని పసుపు కుంకుమ అమ్మవారికి అలంకరించి గ్రామంలో ప్రతి ఒక్కరు ఎటువంటి అనారోగ్యాలు పాలవకుండా పాడు పంటలతో పచ్చదనమైన బడుగు బలహీన వర్గాల అలాగే రైతులు పాడు పంటలతో సుఖసంతోషాలతో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకుండేలా చూడమని అమ్మవారిని వేడుకుంటారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు యూత్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తైక్వాండో ప్లేయర్స్ కు కలర్ బెల్టులు, సర్టిఫికెట్ల ప్రధానం




**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 24 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని ఐలాపూర్ రోడ్డు పెద్దమ్మ టెంపుల్ వద్ద ఆదివారం రోజున మాస్టర్ తైక్వాండో క్లబ్ కోరుట్ల అకాడమీ ప్లేయర్స్ కు తైక్వాండో కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. దాదాపు 40 మంది తైక్వాండో ప్లేయర్స్ టెస్టులో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి వారి వారి స్థాయిని బట్టి బెల్టులు, సర్టిఫికెట్లు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ గందే సంతోష్ కుమార్ విచ్చేసి ప్లేయర్స్ ను ఎగ్జామినేషన్ చేసి బెల్టులు సర్టిఫికెట్లను అందించారనీ మాస్టర్ తైక్వాండో క్లబ్ వ్యవస్థాపకులు, నేషనల్ కోచ్, నేషనల్ రిఫరీ, జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ నావనంది రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్లు జి.మణిదీప్, ఎస్.మహేష్ , పి అమిత్యా లు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ (రిపబ్లిక్ న్యూస్)** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన సందర్భంగా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ ఆధ్వర్యంలో ఆదివారం కోరుట్ల పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామీ దేవాలయం వద్ద కోరుట్ల పట్టణ శాఖ బీజేపీ నాయకులు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ముందుగా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన సందర్భంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్, చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, జిల్లా నాయకులు కస్తూరి లక్ష్మి నారాయణ, సుధవేణి మహేష్, చిరుమల ధనంజయ్, జయశ్రీ, మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్, జక్కుల జగదీశ్వర్, తునికి భాస్కర్, ఇందురి తిరుమల వాసు, కంఠం ఉదయ్, గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణ, ఎలల నారాయణ రెడ్డి, బెక్కం అశోక్, బీజేవైయం నాయకులు సాడిగే మహేష్, కలాల సాయి చంద్, మేకల గణేష్, నల్ల రాజ్ కుమార్, గంద్ర వెంకటేష్, పిట్టల హేమలత, దమ్మ సంతోష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న రాయికల్ కు మంద కృష్ణ మాదిగ

### -ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి నక్క సతీష్



**రాయికల్ పట్టణం.ఆగష్టు 24. ( రిపబ్లిక్ న్యూస్)** రాయికల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి నక్క సతీష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు దివ్యాంగులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు దమాల గంగారాం మాదిగ హాజరై మాట్లాడుతూ పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెన్షన్ పెంచుతానని పెట్టి నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న ఇచ్చిన హామీ పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయడంలో భాగంగా సెప్టెంబర్ 1న రాయికల్ మండల కేంద్రంలో వికలాంగుల మహా గర్జన సన్నాహ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు దుమాల గంగారం తెలిపారు. పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్, జిల్లా కార్యదర్శి మీసాల సాయిలు. సీనియర్ నాయకులు పాలెపు బాలరాజు, రాయికల్ మండల్ దివ్యంగుల అధ్యక్షులు సామల్ల ప్రసాద్, ఉపాధ్యక్షులు పసుల గంగాధర్, ప్రధాన కార్యదర్శి చెంగలి మహేష్ సభ్యులు పల్లికొండ సుధాకర్, లొకిని గంగారాం,తిరుపతి,రాజేందర్, రాజు, పద్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల భారతీయ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 24 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల భారతీయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖులను ఘనంగా సన్మానించారు. వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమితులైన పట్టణానికి చెందిన ఆకుల మల్లికార్జున్ ను, జాతీయ ఖోఖో క్రీడా కారుడు వాసం నవీన్ క్రీడారంగంలో డాక్టరేట్ ను సాధించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ సంఘ సభ్యులు మాట్లాడుతూ పట్టణానికి చెందిన వారు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు సంకు అంబరీష్, లుక్క విరాజ్, ప్రధాన కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, కోశాధికారి ఎక్కల్ దేవి గోపాల్, సహాయ కోశాధికారి నడిమట్ల రాజేశం, సాంస్కృతిక కార్యదర్శి పిట్ట మధు, సలహాదారులు ఎంబేరి అమర్ నాథ్, మామిడాల మహదేవ్, ఏంబేరి రంజిత్, పిట్ట వెంకటేష్, వాసం నవీన్, సిరిపురం ప్రతీప్, ఎంబేరి రవీందర్, నల్ల రాజు, ఏంబేరి ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పనులు పూర్తిచేయండి



**రాయికల్ పట్టణం.ఆగష్టు 24.( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మైతాపూర్ మరియు రాయికల్ రామాజీపేట్ గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టినప్పటికీ ఇంకా అసంపూర్తిగానే ఉండటంవల్ల వర్షాకాలం కావడంతో రహదారి బురద మయం అయి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అధికారులు ఇప్పటికైనా నాణ్యమైన రోడ్డు వేసి రాకపోకలు సజావుగా జరిగేలా చూడాలని భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు ఆకుల మహేష్, పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజనాల మధు, జిల్లా కార్యవర్గసభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు రవీందర్, సంకోజీ మహేష్,వట్టిమల్ల శ్రీను కార్యదర్శులు సత్తన్న,వేణు, కోశాధికారి చింత రాజేష్, సీనియర్ నాయకులు రవీందర్, అంగడి పరమేశ్వర్,సత్యనారాయణ, రవీందర్, జలపతి, బూత్ అధ్యక్షులు రాజారెడ్డి, నరేందర్, రవికిరణ్, సంజీవ్ రాజేష్, శ్రీరామ్ గౌడ్, రాజేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ వినాయక దుర్గ మాత మండపాలకు విద్యుత్ శాఖ ఆదేశాలు.

**రాయికల్ పట్టణం. ఆగస్టు 24. ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి డిమాండ్ మేరకు తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాలకు మరియు దుర్గామాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ మండపాల ఏర్పాట్లు చేయలి

## ‘వృద్ధుల సంరక్షణ బాధ్యత వారసులదే




**రాయికల్ రురల్ ఆగస్ట్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ వృద్ధుల సంరక్షణ బాధ్యత వారసులదేనని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు. రాయికల్ మాండల్ లోని ఇటిక్యాలలోని వృద్ధాశ్రమాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చట్టాలపై, వయోవృద్ధుల సంరక్షణ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వంటశాల, పలు వసతులను పరిశీలించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. న్యాయమూర్తులు నారాయణ, వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ, లావణ్య ఉన్నారు.

## రాయికల్ పాఠశాలలో మట్టి గణపతుల తయారీ




**రాయికల్ రురల్ ఆగస్ట్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలంలోని పీఎం శ్రీ ఇటిక్యాల మోడల్స్ స్కూల్ లో పీఎం శ్రీ యూత్ %ఉ% ఎకో క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మట్టి గణపతులను తయారు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మట్టి గణపతుల తయారీ, ఉపయోగాలపై పై అవగాహన కల్పించారు. తయారు చేసిన మట్టి గణపతులను గ్రామంలో శనివారం పంపిణీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ తెలిపారు.

## సోషల్ మీడియా పోస్టులపై ప్రత్యేక నిఘా




**రాయికల్ రురల్ ఆగస్ట్ 24 (రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ మాండల్ కేంద్రంలో రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజాజీవనానికి భంగం కలిగిస్తూ తరచూ గొడవలకు పాల్పడేవారిని సంబంధిత తహశీల్దార్ల ముందు బైండోవర్ చేయాలన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేసేవారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.

## నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిజాంపేట్ లో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల కేంద్రానికి చెందిన 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీనీ విడి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనకు మెచ్చి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేస్తున్నా అభివృద్ధి పనులకు నిరంతరం ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతు వారు నియోజకవర్గనికి చేస్తున్న సేవలకు ఆకర్షితులై పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత సన్న బియ్యం మహిళలకు ఉచిత ప్రయాణం,విద్య వైద్యం వ్యవసాయం పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నేడు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు యం.రమేష్ మాజీ వార్డు సభ్యులు,సంజీవులు మాల సంఘం అధ్యక్షుడు,బాలయ్య ఉపాధ్యక్షుడు,బి.శ్రీనివాస్, శ్రీనివాస్,బి.రాములు,బి. మల్లయ్య బి.కిష్టయ్య,పి,గోపాల్, యేసయ్య,దవిడ్,దుర్గయ్య,సాయి, దేవదాస్,గోపాల్, డానియల్, రాజు, రమేష్,. నగేష్,సుశీల,పదమ్మ, పోచమ్మ,జయమ్మ,మల్లమ్మ, లచ్చమ్మా,సంజీవులు,కిష్టయ్య, అనిల్,యేసు,దుర్గయ్య,విజయ్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో వారితోపాటు లింగ రెడ్డి మాజీ ఎంపీటీసీ, రాధా కిషన్ సెట్,శంకర్, నిజాంపేట్ గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంకల్హార్ మండలం బీబీపేట్ గ్రామం ఆప్తులు సీనియర్ కాంగ్రెస్ నేత నల్లవాగు ప్రాజెక్టు నీటి సంగం మాజీ చేర్మెన్ గుండు నరేందర్ ముదిరాజ్ గారి నూతన గృహప్రవేశం పటాన్చెరు మిర్చి టౌన్ లో పాల్గోని నరేందర్ కీ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి,వారితోపాటు . గుండు మోహన్ మాజీ జడ్పీటీసీ.బీ రాజు.నాగరాజ్ . తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షుడిని సన్మానించిన బిజెపి నాయకులు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 24 (రిపబ్లిక్ న్యూస్)** భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రాచమడుగు వెంకటేశ్వర్ రావును కథలాపూర్ మండలంలోని తాండ్రియాల, గంభీర్పూర్, బొమ్మన గ్రామ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఘనంగా సన్మానించారు. రాచమడుగు వెంకటేశ్వర్ రావుకు జిల్లా కార్యవర్గంలో ఉపాధ్యక్ష పదవి లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మల్యాల మారుతి, సీనియర్ నాయకులు, బద్రి సత్యం, ఆనంద్ రెడ్డి, కాసోజీ ప్రతాప్, సునీల్, శ్రీను, నవీన్, మహేందర్, రాజేష్, సాయి రెడ్డి, రమేష్, రాజేశం, లింగమూర్తి, జగన్, అశోక్, రఘు, స్వామి, బాపురెడ్డి, సురేష్, అంజయ్య, తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.




## కోటిలింగాల ఆలయం లో ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు

### - ఆలయంలో ప్రత్యేక పూజలు - బిజెపి కార్యకర్తల రక్తదాన శిబిరం





**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 ( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా ధర్మపురి వెల్గటూర్ మండలంలోని కోటిలింగాల పార్వతి కోటేశ్వర స్వామి దేవస్థానంలో ధర్మపురి అరవింద్ 49 వ జన్మదిన వేడుకలు వెల్గటూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పాలాభిషేకం చేసి, ఎంపీ ధర్మపురి అరవింద్ పేరిట అర్చన చేయించి, ఎంపీ అరవింద్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పార్టీ అధ్యక్షుడు గోపతి జనార్ధన్ తో పాటు పలువురు కార్యకర్తలు రక్తదానం చేశారు. ఇటీవలే జిల్లా కార్యవర్గంలో నూతనంగా భాద్యతలు చేపట్టిన జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాలరెడ్డి , జిల్లా ప్రదాన కార్యదర్శిగా పిల్లి శ్రీనివాస్, కొమ్ము రాంబాబు లను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కన్నం అంజయ్య, మద్రిపెల్లి సత్యం, ఈర్తి మదూకర్ యాదవ్, నలుమాచు వైకుంఠం, కస్తూరి మురళి, చింతకింది అనసూయ, రావు హనుమంతరావు, చెవులమద్ది శేఖర్, కుమ్మరి తిరుపతి, పల్లె మోహన్ రెడ్డి, కొక్కు బాలకృష్ణ, ఐటీ సెల్ సాయి, జక్కుల మహేష్, దుంపటి కిరణ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పేరిట దళితుల ఐక్యతను దెబ్బ తీసేందుకు దేశ వ్యాప్త కుట్ర

## నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ రాక్స్ అండ్ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ రత్నాకర్



**చిత్తూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 24 ( రిపబ్లిక్ న్యూస్)** చిత్తూరు ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కుట్రలో చంద్రబాబు నాయుడు భాగస్వామి గా మారినట్లు ఆరోపించారు. అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గం పై తెలుగు రాష్ట్రాల్లో కత్తిగట్టాయనీ వాపోయారు. జగన్మోహన్ రెడ్డి దీనిపై కనీసం నోరు మెదపకపోవడం దురదృష్టకరం అన్నారు. జగన్ ఈనాటికి తన స్టాండ్ ఏంటో చెప్పకపోవడం, అత్యంత బాధాకరం అన్నారు. కులాన్ని, మతాన్ని రెచ్చగొట్టి ఈ దేశాన్ని విభజించి, దేశాన్ని అమ్ముకునే పనిలో బిజెపి ఉందని ధ్వజమెత్తారు. రిజర్వేషన్ పేరుతో ఎస్సీలు కొట్టుకు చావండి అనే ఉద్దేశంతోనే ఎస్సీ వర్గీకరణను తెర పైకి తేవడం జరిగిందనీ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ తప్పు అని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాల్సిందే అని డిమాండ్ చేసారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించేంతవరకు ఈ నిరంతర శాంతియుత పోరాటం కొనసాగుతుందనీ చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు వల్లత్తూరు ఉదయ్ కుమార్, మహాసముద్రం కృష్ణ, బుల్లెట్ బాబు దేవా , సంతోష్ కుమార్, పూతలపట్టు ఏసు, దేవా తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల మనోధైర్యం కోసమే అవగాహన సదస్సులు

## - సీనియర్ సిటీజేన్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు 24( రిపబ్లిక్ న్యూస్ )**



వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల ఆత్మహత్యల నివారణ-పిల్లల బాధ్యత,ప్రభుత్వ చట్టాలు,వృద్ధుల సంరక్షణ చట్టం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. వృద్ధుల కేసుల పరిష్కారంలో కృషి చేస్తున్న హరి ఆశోక్ కుమార్ తోపాటు 36 మంది ప్రతినిధులను సన్మానించారు..ఈ సదస్సులో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, కౌన్సిలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షులు విజయ్, ఎం.డి.యాకూబ్, దిండిగాల విఠల్ ,,డివిజన్ల ప్రతినిధులు పబ్బా శివానందం,రాజ్ మోహన్, వొజ్జల బుచ్చిరెడ్డి, సౌడాల కమలాకర్, బి.రాజేశ్వర్,, యువజన సంఘాల రాష్ట్ర నేత ధోనూరి భూమా చారి , మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,రాధ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జాజాల రమేష్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 ( రిపబ్లిక్ న్యూస్)**
రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, న్యాయవాది జాజాల రమేష్ పేర్కొన్నారు.

ఆదివారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం నేరెళ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసారపు బాలగౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొని జాజాల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా చేయడంలో విఫలమైందని అన్నారు. ఇట్టి విషయాన్ని స్వయంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు లు కొన్ని కేంద్ర ప్రభుత్వ పొరపాటు చర్యల వలన రాష్ట్రంలో యూరియా కొరత ఉన్న మాట వాస్తవమే నని పత్రికాముఖంగా వెల్లడించారని, దీనిపై అవగాహన రాహిత్యంతో స్థానిక బీజేపీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఓ పక్క యూరియా కొరత తో రైతులు ఇబ్బంది పడుతుంటే నేరెళ్ల బీజేపీ నేత 29 బస్తాల రాయితీ డబ్బులు ఏ విధంగా అధికారులకు చెల్లించి పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. బిజెపి నాయకులు కేవలం వారి సామాజిక వర్గానికి, వారి బంధువులకు యూరియా బస్తాలు పంపిణీ చేసి, రైతులందరికీ పంపిణీ చేశామని చెప్పుకోవడం హాస్యాస్పదమని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నందుకు బీజేపీ నాయకులు సిగ్గుపడాల్సింది పోయి, బీరాలు పలకడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసారపు బాలగౌడ్,సింగిల్ విండో వైస్ ఛైర్మన్ శేర్ల రాజేశం, ఏఎంసి డైరెక్టర్ మెరుగు పరశురాం,మాజీ ఎంపీటీసీ రెడ్డవేని సత్యం, ఇంద్రాల మల్లేశం, పాల గణేశ్, జుంజురు అశోక్, జంగిలి తిరుపతి, కొదురుపాక మల్లేశం, గొర్రె సురేష్, దాస గణేష్, కొండ గణేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా ఉంటా

## కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



కాకినాడ, ఆగస్టు 24: కాకినాడ జిల్లాలో మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా తన వంతు కృషి చేస్తానని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. పిఠాపురం నియోజవర్గం యు.కొత్తపల్లి మండలానికి చెందిన మత్స్యకార సంఘాల నాయకులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తో భేటీ అయ్యి పలు సమస్యలపై చర్చించారు. యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ, అమీనాబాద్, కోనపాప పేట,మూలపేట తదితర గ్రామాలు చెందిన మత్స్యకారులు వేటకు వెళ్లి కృష్ణా జిల్లా పెదన నియోజకవర్గం,చిన గొల్లపాలెం మరియు డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది నరసాపురం ప్రాంతాల వద్ద తమ మత్స్య సంపదను అన్ లోడింగ్ చేసుకుంటుంటే స్థానిక మత్స్యకారులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని మొరపెట్టుకున్నారు దీనిపై తక్షణమే స్పందించిన ఆయన మచిలీపట్నం ఎంపీ బాలసౌరి, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ లతో ఫోన్లో మాట్లాడి అక్కడికక్కడే సమస్యను పరిష్కరించారు. అలాగే యు. కొత్తపల్లి మండలం, అమీనాబాద్ హార్బర్ వద్ద రోడ్డును నిర్మించాలని మత్స్యకార నాయకులు విజ్ఞప్తి చేయగా, ఎంపీ లాడ్స్ నిధులతో అభివృద్ధి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘాల నాయకులు గంటా విజయ్ కుమార్, నక్కా చినబాబు, సురాడ నాగేశ్వరరావు, మరడ కొండయ్య, చోడిపల్లి చిట్టిబాబు,ముడి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో యాదవుల సత్తా చాటాలి

## - జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24( రిపబ్లిక్ న్యూస్)**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులంతా సంఘటితమై సత్తా చాటాలని అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమారు మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం సారంగాపూర్ మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు యాదవ సామాజిక వర్గాన్ని గుర్తించి, ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ స్థానాల్లో యాదవ సామాజిక వర్గానికి చెందిన వారే అధిక సంఖ్యలో గెలుపొందేలా కార్యాచరణ రూపొందించామని, ఆ దిశగా యాదవ నాయకులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సారంగాపూర్ మండల అఖిల భారత యాదవ మహాసభ కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడు గా చెకుంట శేఖర్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మానుక తిరుపతి యాదవ్ లను, యువజన విభాగం అధ్యక్షుడు గా ఏన్నూసు మధు యాదవ్, ఉపాధ్యక్షులుగా పొన్నాల రాజ్ కుమార్ యాదవ్ లను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం యాదవ్, ఏరవేణి లక్ష్మణ్ యాదవ్, అధికార ప్రతినిధి బైరీ మల్లేశం యాదవ్, జగిత్యాల రూరల్ అధ్యక్షులు గడ్డి మల్లేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ సురేష్ బాబును సత్కరించిన నాయకులు



**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 24 (రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సురేష్ బాబును ఆదివారం ఘనంగా సన్మానించారు. రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాన్ని ముగించుకొని కోరుట్లకు తిరిగి వస్తున్న సమయంలో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ఓ కుటుంబానికి రోడ్డు ప్రమాదం జరిగింది. సిఐ సురేష్ బాబు వెంటనే తన వాహనాన్ని ఆపి, ప్రమాదంలో గాయపడ్డ వారిని తన వాహనంలో ఎక్కించుకొని, కోరుట్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి, వైద్య పరీక్షలు చేయించారు. మానవత్వాన్ని చాటిన సీఐ సురేష్ బాబును ఈ సందర్భంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఇంద్రాల హరీష్, కాంగ్రెస్ నాయకులు బద్ది మురళి, అంబేద్కర్ సంఘ నాయకులు గురుమంతల సత్తయ్య, సామల వేణుగోపాల్, బలిజ సంతోష్ కుమార్, చిన్న రాజం తదితరులు ఉన్నారు.

# శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతుల ముగింపు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24 ( రిపబ్లిక్ న్యూస్ )**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంపు శ్రీ కోదండ రామాలయంలో గత పది రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆదివారం ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా గాయత్రి పరివార్ నిర్వాహకులు వేముల రాంరెడ్డి మాట్లాడుతూ గత పది రోజుల నుండిశ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతులకు పట్టణంలో ని మహిళలు, భక్తులు పాల్గొని భగవద్గీత శ్లోకాలను వాటి తాత్పర్యాలను నేర్చుకున్నారన్నారు. భగవద్గీత కేవలం పాడుకోవడానికి కాదని, గీతను అర్థం చేసుకుంటే జీవితంలో వచ్చే ఎలాంటి సమస్యకైనా అందులో సమాధానం దొరుకుతుందన్నారు. హైందవ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరు భవద్గీత శ్లోకాలను పఠించాలని సూచించారు. పది



రోజులపాటు భగవద్గీత శ్లోకాలను నేర్చుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గీతా బోధకుడు వేముల రాంరెడ్డి భవద్గీతలోని ప్రతి శ్లోకానికి అర్థాన్ని వివరిస్తూ ఆనాటి సంఘటనలను కళ్ళకు కట్టినట్టు వివరించిన తీరు పలువురు భక్తులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఆచార్యులు వేముల రాంరెడ్డి 17వ అధ్యాయం లోని



శ్రద్ధాత్రయ విభాగం గురించి చెబుతుంటే, శ్రోతలు మంత్ర ముగ్ధులయి విన్నారు. ఈ కార్యక్రమం లో పూట్కూరి మాధవ రెడ్డి, బోయినపల్లి భరతేశ్వరరావు, ఎల్లాల రాజేశ్వర్ రెడ్డి, కొండపల్లి హరిప్రియ, ఓరుగొండ సునీల, ఎడవెల్లి దేవారెడ్డి,సామాజిక వేత్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ఈశ్వర దేవాలయంలో శ్రావణమాసం సమాప్తి





**తాండూరు ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)** చెరువు వెంట ఈశ్వర దేవాలయం లో ఆదివారం ఘనంగా శ్రావణ మాస భక్తి సమాప్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భజన మండలి ఆధ్వర్యంలో భారీ ఎత్తున భజన కీర్తనతో ఆధ్యాత్మిక వాతావరణం దేవాలయంలో సంతరించుకుంది. అనంతరం దేవాలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమానికి నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు మాట్లాడుతూ...దినదిన అభివృద్ధి చెందుతున్న ఈశ్వరదేవాలయానికి దాతలు సహకరించాలని అన్నారు. ప్రతి హిందూ పండుగ రోజు వివిధ కార్యక్రమాలతో దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని దీనికి భక్తుల సహకారం ఎంతగానో అవసరమని దేవాలయ గౌరవ అధ్యక్షులు వాలి శాంత్ కుమార్ అన్నారు.

# నూతన బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
కంగ్టి మండల పరిధిలోని జిర్గి తండా పంచాయతీ పరిధిలోని రామ్ సింగ్ తండాకు నూతన బీటీ రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,
రామ్ సింగ్ తండాకు రోడ్డు కావాలని ఎన్నో ఏండ్ల కల మా తాతల నాటి కలలను నిజాం చేసి తండా కు రోడ్డును వేయిస్తున్నందుకు తండా వసూలు హర్షం వ్యక్తం చేశారు అలాగే ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారి మరియు కాంగ్రెస్ ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామ్ సింగ్ తండా కు గతంలో మా నాన్న స్వర్గీయ కిష్టారెడ్డి గారు ఎమ్మెల్యే గా ఉన్నపుడు ఈ తండాకు ఫార్మేషన్ రోడ్డును వేయడం జరిగిందనీ అదే రోడ్డు ఇప్పటి వరకు ఉందని,గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ హయాంలో ఈ రోడ్డును ఏ బిఆర్ఎస్ నాయకుడు పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పుడు నేను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత రాష్టంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఖేడ్ నియోజకవర్గంలోని అన్ని తండాల రోడ్డులకు ప్రపోజల్స్ నివేదికలను పంపించమని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడికి ప్రతి సంక్షేమ పథకాన్నీ అందిస్తున్నామనీ అలాగే



గ్రామాలలో ఎంతో అభివృద్ధి చేస్తున్నాం అన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను మరియు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృత స్థాయిలు తీసుకుపోవాలని రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన ప్రతి ఒక్కరిని గెలిపించాలని ఈ సందర్భంగా అన్నారు
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు వైద్యనాథ్ పాటిల్,బాబు పాటిల్, పల్లవి పరుశురాం,బన్సీ రామ్,శివాజీ మాజీ సర్పంచ్లు,విజయ్,దేవిదాస్, మనోజ్ పాటిల్, జగదీష్ పాటిల్,శివకుమార్,రవి, రాము,సురేష్,లక్ష్మణ్ నాయక్,బాబు, సురేష్,డేవిడ్, తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాల ద్వారా

## పేదలకు వైద్య సేవలు చేయడం అభినందనీయం

### -డాక్టర్ జి. రవికృష్ణ.



**నంద్యాల, ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం గాంధీ చౌక్ సమీపంలో గల నెరవాటి పాలి క్లినిక్, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, డాక్టర్ అరుణ కుమారి పర్యవేక్షణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నిరవాటి పాలిటెక్నిక్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినంది ఏమన్నారు ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు వైద్య సేవలు చేయడం అభినందనీయమన్నారు. నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో వివిధ సందర్భాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని ఆయన నంద్యాల వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నేరవాటి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గురువారం నెలవాటి పాలే క్లినిక్ లో ఓపి సేవలు ఉచితంగా అందిస్తున్నామని ఆయన ప్రకటించారు. ఉచిత వైద్య శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ సుమన్, స్త్రీ వ్యాధి,ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ ఫాతిమా, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ దివ్య తేజ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నటరాజు, దంత వైద్యురాలు డాక్టర్ పద్మ ప్రియాంక దాదాపు 300 మంది రోగులను పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించి,50వేల రూపాయలు విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 150 మందికి ఎముకల సాంద్రత పరీక్షలు (బోన్ డెన్సిటీ టెస్ట్) నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల లైన్స్ క్లబ్ తరఫున అధ్యక్షులు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమ్మిదేల జనార్దన్ శిబిరంలో ఉచిత సేవలు అందించిన వైద్యులను శాలువా,జ్ఞాపకలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రవాటి సత్యనారాయణ,రమేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# భాస్కరాపురం లో వెలగని వీధిదీపాలు

**: సుపరిపాలన లో తొలి అడుగులో నెలక్రితం ఎమ్మెల్యే కు పిర్యాదు**

**: వీధిదీపాలు వేయాలని అధికారులు ఆదేశించిన ఎమ్మెల్యే -: నెల రోజులైనా పట్టించుకోని అధికారులు**



**నందికొట్కూరు, ఆగస్టు24, (రిపబ్లిక్ న్యూస్) :** గ్రామంలో వీడి దీపాలు వెలగడం లేదని, ఏ నాయకుడు ఏ అధికారి మా గ్రామంలో వీధిదీపాలు వేయడం లేదని గ్రామ ప్రజలు గ్రామానికి సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు ప్రజలు పిర్యాదు చేసారు. సమస్య విన్న ఎమ్మెల్యే వీధిదీపాలు వెంటనే వేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే జయసూర్య గ్రామనికి వచ్చి నెల రోజులు దాటినా నేటికి అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం... జూపాడుబంగ్లా మండల పరిధిలోని భాస్కరాపురం గ్రామంలో గత నెల రోజులుగా వీధిదీపాలు వెలగడం లేదు. పట్టించుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవ్వరు పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో ప్రజలు బయటకు వెళ్లాలంటే కూడా వీధిదీపాలు వెలగక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎక్కడ ఏ పాము, ఏ విష పురుగు ఉంటుందోనని, ఏది ఎప్పుడు కారుస్తుందోనని భయాందోళనలో ఉన్నారు. గత నెలరోజులు ఏ అధికారి పట్టించుకోవడం లేదని, గత నెలలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కు వీధిదీపాలు వెలగడం లేదని పిర్యాదు చేశారు. అయినప్పటికీ ఏ అధికారి పట్టించుకువడం లేదని, ఎమ్మెల్యే చెప్పిన వీధిదీపాలు వేయకపోవడం దారుణమని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీధిదీపాలు వెలుగేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# దుకాణం దారుడి ఆట కట్టించిన విజిలెన్స్

**పార్నపల్లిలోని ఫర్టిలైజర్ దుకాణంలో సోదాలు**

**అధిక ధరకు విక్రయించడంతో**

**103 డిఏపి బస్తాలు సీజ్**

**ఆదారాలతో పట్టుకున్న విజిలెన్స్ పోలీసులు**

**ఎరువుల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు**

**వాటి విలువ సుమారు రూ 1,39,050**





**బండి ఆత్మకూరు, ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరతతో అల్లాడి పోతున్న రైతన్నలను మరింత ఇబ్బందులకు గురి చేస్తున్నారు.. ఎరువుల దుకాణం దారులు.మూలీగే నక్కపై తాటికాయ పడ్డట్టు అనే చందాన ఎరువుల దుకాణం దారులు ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తూ రైతుల నడ్డి విరుస్తున్నారు. ఈ క్రమంలో విజిలెన్స్ అధికారులు ఎరువుల దుకాణం పై తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై వెంకటప్రసాద్, బండి ఆత్మకూర్ ఎస్సై జగన్ మోహన్ లు స్థానిక మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తో కలిసి బండి ఆత్మకూరు మండలం, పార్నపల్లి గ్రామం నందు ప్రశాంతి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో తనిఖీలు చేశారు. తనిఖీల్లో భాగంగా ఏ.కోడూరు గ్రామానికి చెందిన నాగరాజు అనే రైతును దుకాణంలో డిఎపి కొనుగోలు చేయాల్సిందిగా పంపారు. అయితే ఇది గమనించని సదరు దుకాణం యజమాని ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరకు డిఏపి విక్రయించాడు. ఒక బస్తా రూ 1420 చొప్పున అమ్మాడు. కాగా ఎమ్మార్పీ ధర రూ 1350 రూపాయలు ఉండగా ఒక బస్తా పై సుమారు 70 రూపాయలు అదనంగా వసూలు చేశాడు. అయితే బిల్లులో మాత్రం రూ 1350 మాత్రమే నమోదు చేశాడు. ఈ క్రమంలో అదనంగా రూ 70 రూపాయలు వసూలు చేయడం విజిలెన్స్ అధికారులు గుర్తించి ఫోన్ పే ద్వారా జరిగిన లావాదేవీలను పరిశీలించారు. దీంతో ఎమ్మార్పీ కన్నా అధిక ధరకు విక్రయించినట్టుగా నిర్ధారించుకొని ఈసీ యాక్ట్ 1955 మరియు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం 6ఏ కేసు నమోదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. అంతేకాకుండా సదరు దుకాణం నందు రూ.1,39,050 విలువగల 103 డిఎపి బస్తాలు సీజ్ చేసినట్లు ఆయన వివరించారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు 6%ూ% కేసు రిపోర్టు పంపిస్తామని ఏవో తెలిపారు.ఈ తనిఖీల్లో వ్యవసాయ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.

### శిబిరంలో 400 మందికి వైద్య పరీక్షలు.



**వెలుగోడు ఆగస్టు 24 రిపబ్లిక్ న్యూస్** వెలుగోడు పట్టణంలో ఆదివారం నాడు డాక్టర్ ఆఫ్రిద్ సహకారంతో నంద్యాల పట్టణ ఉదయానంద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయానంద హాస్పిటల్స్5 వ వార్షికోత్సవ సందర్భంగా ఈఉచిత మెగా వైద్య శిబిరం, వెలుగోడు ఎమ్ ఏ క్లినిక్ నువ్వు నిర్వహించడం జరిగింది. ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ సెంటర్ నుండి డాక్టర్. రమేశ్వర్ రెడ్డి, కార్డియాలజిస్ట్, డాక్టర్ ముఖేష్ రెడ్డి, ఆర్థోపెడిక్, క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య నిపుణులు డాక్టర్ హసీనా, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నోబుల్, కంటి వైద్య వైద్య నిపుణులు పాల్గొన్నారు. 450 మంది రోగులకు,క్యాన్సర్ వైద్యుల చె రొమ్ము క్యాన్సర్ పరీక్ష , గుండె వైద్య నిపుణులచే 2డి ఎకో, ఈసీజీ, షుగరు, బీపీ , ఎముకలు కీళ్ల వైద్య నిపుణులచే, కంటి వైద్య నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులనుఉచిత పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో గుండె వ్యాధులకు సంబంధించి 15 మంది కి ఆంజియోగ్రామ్ కి, 20 మందికి టీ ఎం టి, టీ కే ఆర్ తుంటి కాలు మార్పిడి 5 మంది, రొమ్ము క్యాన్సర్ సస్పెక్టెడ్ రెండు కేసులను గుర్తించి మెరుగైన వైద్య చికిత్సల కోసం రిఫరల్ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలోజనరల్ మేనేజర్ మాసూల్దార్ రెహమాన్, యూనిట్ హెడ్ ఓబుళపతి, ఎగ్జిక్యూటివ్ మధార్ వలి, అశోక్, ప్రవీణ్ కుమార్, 2డి ఎకో, అస్తమిస్ట్ మరియు మామోగ్రామ్ టెక్నీషియన్ లు పాల్గొన్నారు.

# పాములపాడు గ్రామ ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్, పాలక సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మాండ్ర.శివానందరెడ్డి



**పాములపాడు ఆగస్టు 24 రిపబ్లిక్ న్యూస్:-** మండల కేంద్రమైన పాములపాడులోని, ఆంధ్రప్రగతి రైతు సేవ సహకార సంఘము లిమిటెడ్ నందు జరిగిన పాములపాడు పాలకవర్గ సభ్యుల యొక్క ప్రమాణ స్వీకార మహోత్సవము కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర.శివానందరెడ్డి లు పాల్గొనడం జరిగింది.

అనంతరం ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార సంఘ చైర్మన్ గా ఎన్నికైన రాయపాటిగోవిందు, వ్యవసాయ సహకార మెంబర్ వెంకటస్వామి, వ్యవసాయ సహకార మెంబర్ చిన్న స్వామన్న లను నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర.శివానందరెడ్డి మరియు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్- వీరం. ప్రసాద్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్- మాండ్ర.సురేంద్ర రెడ్డి, నందికొట్కూరు మహిళా నాయకురాలు డాక్టర్ డి.వనజ, ఆత్మకూరు రూలర్ సిఐ- ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కే.సురేష్ బాబు, మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ %ఠ% టిడిపి మండల నాయకుడు జి.హరిప్రసాద్ యాదవ్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార సంఘం బ్యాంకు మేనేజర్- లక్ష్మణ నాయక్, పాములపాడు గ్రామ సర్పంచ్- మేకల.భాగ్యమ్మ, తుమ్మలూరు గ్రామ సర్పంచ్- వి.వరప్రసాద్, రుద్రవరం గ్రామ సర్పంచ్ వి. రామస్వామి, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు- కలబండి.అంకన్న, ఎర్రగుడూరు హరినాథ్ రెడ్డి, శివ శంకర్ స్వామి, మద్దూరు తిమ్మారెడ్డి, వాడాల జనార్దన్ రెడ్డి, బానుముక్కల బండ్లమూరి. మహేష్, జూటూరు నాయిని.మధు, నాయిని.ఉపేంద్ర, పూసల కృష్ణ, సోషల్ మీడియా ప్రతినిధి ముద్రగడ.వాసు, శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ కరస్పాండెంట్ ఆర్ఎస్ ఆర్.గోపాల్, బానకచర్ల బండ్లమూరి.చంద్రశేఖర్, బిజెపి పార్టీ జిల్లా నాయకులు చల్లా. దామోదర్ రెడ్డి, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు- రాయపాటి.మురళీమోహన్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు టి.వెంకటేశ్వరరావు, ఏం.రాజు, నాయకులు ఎం.రాజశేఖర్, కదుమూరు.గోపాల్, టి.అశోక్, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గుడిసె దగ్ధం.. నాలుగు లక్షల మేర ఆస్తి నష్టం

### సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారిన బాధితులు







**బండి ఆత్మకూరు, ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):-** మండల కేంద్రం బండి ఆత్మకూరులో ప్రమాదవశాత్తు గుడిసెకు నిప్పంటుకొని పూర్తిగా కాలీ బూడిద అయిపోయింది. గ్రామానికి చెందిన మరియమ్మ నివాసం ఉంటున్న గుడిసె ఆదివారం షార్ట్ సర్క్యూట్ కారణంగా నిప్పంటుకొని అందులో ఉన్న బంగారు, డబ్బులు ఇతర వస్తువులతో పాటు ఆహార పదార్థాలు కాలీ బూడిదయ్యాయి. గుడిసెలో ఉన్న సుమారు రెండు తులాలకు పైగా బంగారం, రూ 50 వేల నగదు, దుస్తులు, ఇతర వస్తువులు కాలిపోవడంతో బాధితురాలు మరియమ్మ సర్వం కోల్పోయింది. దీంతో లబోదిబోమంటూ రోదిస్తోంది. విషయం తెలుసుకున్న స్థానికులు మంటలు ఆర్పి ప్రయత్నం చేసిన జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితురాలు వేడుకుంటుంది.

# సైకిల్ ర్యాలీని నిర్వహించిన జిల్లా పోలీస్ యంత్రాంగం

**సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకొనే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం**





**నంద్యాల క్రైం, ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సన్ డే ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయం నందు రిజర్వు ఇన్స్పెక్టర్ మంజునాథ పచ్చ జెండాను ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్ని సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ప్రస్తుతం మనమందరి జీవన శైలిలో ప్రతిరోజూ ఎక్కువగా శారీరక శ్రమ తగ్గించుకునేందుకు ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగించడం వలన శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి.మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని అందులో భాగంగా తమ దైనందిన జీవనశైలిలో కొంత సమయం సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సైక్లింగ్ సాధారణ ఆరోగ్యపరిరక్షణ కోసం ఒక సరళమైన, సురక్షితమైన మార్గమని, ఇది కేవలం శరీరానికి మేలు చేయడం మాత్రమే కాక, పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని కావున సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకొనే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పోలీసు అధికారులు తెలిపారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## సమాజ మార్పు కోసం అడవినాతనుకుంటని ఆదర్శంగా తీసుకోవాలి

### : రిటైర్డ్ ఐఎఫ్ఎస్సి గౌతమ్




**పుంగనూరు ప్రతినిధి 24 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
రిటైర్డ్ ఐఏఎస్ టి. ముని వెంకటప్ప ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి వర్ధంతి సందర్భంగా, దళితులచే అగ్రకులస్తులు గృహప్రవేశం చేయడం జరిగింది. ప్రొఫెసర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ కులమత మార్పు వలెను సామాజిక మార్పు వస్తుందని తెలియజేశాను. దీనికి కులాంతర వివాహము మతవివాహాలు ప్రోత్సహించినప్పుడే మతము కులము పోయి సామాజిక మార్పు వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఎఫ్ఎస్సి గౌతమ్, మాజీ సర్పంచ్ జయరాం రెడ్డి, బిఎస్ఎన్ఎల్ మాజీ ఎంప్లాయి శ్రీరాములు, సుదర్శనం, మునస్వామి, అంబేద్కర్ నగర్ వ్యవస్థాపకులు బ్యాంక్ రెడ్డప్ప, మోడల్ స్కూల్ హాస్టల్ వార్డెన్ జానకి, గ్రామస్తులు పాల్గొన్నారు. దళితులను అగ్రకులస్థులకు చెందినవారు వాళ్ళ ఇంట్లోకి ఆహ్వానించడం జరిగింది. సమాజ మార్పు కోసం అడవినాతనుకుంట గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరడం జరిగింది. 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోస్టర్ వెంకటరెడ్డి గారికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అవార్డుతో సన్మానించారు. అదేవిధంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ ఒకసారి వెంకట్ రెడ్డి కుమార్తె సుజలకు అవార్డు ఇవ్వడం జరిగింది. ముని వెంకటప్ప గారి స్ఫూర్తితో పరివర్తన సంస్థ పనిచేస్తుందని తెలియజేశారు

## ఎంపీ మిథున్ రెడ్డికి తొందరగా బయలు రావాలని విశిష్ట పూజలు



**పుంగనూరు ప్రతినిధి 24 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
రాజంపేట పార్లమెంటు సభ్యులు ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని కాటిపేరు గ్రామ పంచాయతీ వై ఎస్ ఆర్ సి పి నాయకులు గంగమ్మ గుడిలో అమ్మవారికి అభిషేకం పూజలు చేశారు. వీరు మాట్లాడుతూ ఈ దుర్మార్గ ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులు నుంచి విముక్తి కలిగి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆ దేవున్ని కోరారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, మాజీ బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, మాజీ ఎంపీపీ అంజిబాబు, రాష్ట్ర వైఎస్సార్సీపి విద్యార్థి విభాగ కార్యదర్శి కళ్యాణ్ భరత్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి,లడ్డు రమణ, చెంగారెడ్డి, గంగాధర్, నరేష్, విజయ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గువ్వల రామకృష్ణారెడ్డికి ఘన నివాళులు



**పుంగనూరు ప్రతినిధి 24 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బోయకొండ ఆలయ మాజీ చైర్మన్ దివనంత గువ్వల రామకృష్ణారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు స్థానిక బస్టాండ్ వద్ద తెలుగు ప్రజల ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు అర్జున్ రాయల్, ఆవుల పవన్ కుమార్, మనీ సింగ్, అనూష్ ఆధ్వర్యంలో జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు నిబద్ధతతో పనిచేసిన ఆయన ప్రజల హృదయాల్లో నిలిచిపోయారాని అన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డంవారిపల్లి మాజీ సర్పంచ్ వెంకటరమణ, ముని వెంకటప్ప, కుమార్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఐఏఎస్ టి. ముని వెంకటప్ప కు 11వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు



**పుంగనూరు ప్రతినిధి 24 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్** చౌడేపల్లి మండలం లద్దిగం ఆదర్శ గ్రామంలో కీర్తిశేషులు టీ. ముని వెంకటప్ప గారు రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి 11వ వర్ధంతి. చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప ఆధ్వర్యంలో జరిగినది ముని వెంకటప్ప గారు డాక్టర్ .బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో సమాజానికి సేవ చేయటం జరిగింది. ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదువుకోవడానికి సంక్షేమ హాస్టల్, గురుకుల పాఠశాల చేర్పించి మంచి సేవ చేయాలని కులం మతం మార్పుతో సామాజిక సేవ చేయటం జరుగుతుంది . ఆయన లబ్ధిగం గ్రామం ఆదర్శ గ్రామంగా చేయాలని కోరిక .కావున అంటరానితనం పోవాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్ రెడ్డప్ప మరియు తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ హేమ మునివెంకటప్ప రిటైర్డ్ ఐఎఫ్ఎస్సి గౌతమి గారు, ఆ గ్రామస్తులు పాపిరెడ్డి రిటైర్డ్ ఇంజనీర్ ,అంబేద్కర్ భవన్ చౌడేపల్లి అధ్యక్షులు బ్యాంకు రెడ్డప్ప, పుంగనూరు అంబేద్కర్ భవన్ సభ్యులు సుమిత్ర రమణా, మునుస్వామి, బ్యాంక్ శ్రీరాములు, గ్రామస్తులు ఎం.మునుస్వామి, టి. సుదర్శన్ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 10 పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్, సెర్చ్ నిర్వహణ

## 70 మోటార్ సైకిళ్ళు, 50 మద్యం బాటిళ్లు, 20 లీటర్ల నాటు సారాయి స్వాధీనం

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక





**నంద్యాల క్రైం, ఆగస్టు 24, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ప్రతి ప్రాంతంలో పోలీసులు ప్రజల మధ్య ఫ్రెండ్లీ పోలీసింగ్ పెంపొందించడం, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి, నేరాల నియంత్రణలో భాగంగా ఆదివారం తెల్లవారుజామున నంద్యాల జిల్లా వ్యాప్తంగా 10 పోలీసు స్టేషన్ ల పరిధిలలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.

**కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ వివరాలు**

1నంద్యాల సబ్ డివిజన్ బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏ.కోడూరు గ్రామం నందు, గోస్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పసురపాడు నందు ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్లు నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 12 వాహనాలను, 21 క్వాటర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ రుద్రవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్దకంబాలురు నందు, కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని జగజ్జనని నగర్ గ్రామం నందు ఆయా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 10 వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. డోన్ సబ్ డివిజన్ నందివర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామం, డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటనాయుని పల్లె నందు బేతంచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోనిదుర్గా పేట నందు ఆయా అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 27 మోటార్ సైకిళ్లను,15 క్వాటర్ బాటిల్లును స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆత్మకూర్ సబ్ డివిజన్ ఆత్మకూర్ టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని కొట్టాల చెరువు నందు, ఆత్మకూర్ రూరల్ సర్కిల్ పాములపాడు పోలీసు స్టేషన్ పరిదిలోని ఎర్రగూడూరు నందు, నందికొట్కూరు టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని శికారిపేట నందు ఆయా అధికారుల ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించగా సరైన ధ్రువపత్రాలు లేని 21 మోటార్ సైకిళ్లను,14 క్వాటర్ బాటిల్లును,20 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంశం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాల అడ్డుకట్టకి పోలీసు శాఖ నిర్వహించే కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమానికి ప్రజలు వంతు సహకారాన్ని అందించాలని పోలీసు అధికారులు కోరారు. అనంతరం అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘీక శక్తుల ఏరివేతే లక్ష్యంగా మరియు అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం మొదలగు వాటి నివారణకు ప్రత్యేక కార్యాచరణ ద్వారా అరికట్టుటకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పిస్తూ సైబర్ క్రైమ్,రోడ్డు ప్రమాదాల పై స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని చట్ట వ్యతిరేక చర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100కు తెలియజేయాలని కోరారు.

## గువ్వల రామకృష్ణారెడ్డికి నివాళులు అర్పించిన గువ్వల రమేష్ రెడ్డి





**పుంగనూరు ప్రతినిధి 24 ఆగస్టు రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు, బోయకొండ దేవస్థానం మాజీ చైర్మన్, మాజీ జడ్పిటిసి చౌడేపల్లి గువ్వల రామకృష్ణారెడ్డికి 5 వర్ధంతి సందర్భంగా ఘాట్ దగ్గర నివాళులు అర్పించిన ఆయన తనయుడు,చౌడేపల్లి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి). ఆయన మాట్లాడుతూ చౌడేపల్లి మండల్ ప్రజలకు ఎనలేని సేవలందించి, మహానేత గా ప్రజలకు ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరించే తత్వం, ప్రతి ఒక్కరిని ప్రేమగా పలకరించి తన కుటుంబంలో ఒకరిగా భావించి కల్మషం లేని వ్యక్తి, ప్రజల మందలను పొంది వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి, మంచికి మారుపేరుగా ఆయన స్థిరస్థాయిగా అందరి గుండెల్లో నిలిచారని అన్నారు. అనంతరం మండల నలుమూలల నుండి భార్య తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గువ్వల రామకృష్ణారెడ్డి గారి అభిమానులు కార్యక్రమానికి హాజరై ఆయనకు నివాళులు అర్పించారు. అనంతరం ఆనందాన కార్యక్రమం నిర్వహించారు.

# కుప్పం నియోజకవర్గంలో కృష్ణమ్మ తల్లి పరవళ్ళు





**శాంతిపురం ఆగస్టు 24 (రిపబ్లిక్ న్యూస్)**
గంగాదేవిని దివి నుండి బువ్వకి దింపినవాడు భగీరథుడైతే ఎక్కడో ప్రవహిస్తున్న కృష్ణమ్మ తల్లిని కుప్పం దగ్గరకు రప్పించినవాడు కుప్పం ముద్దుబిడ్డ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కుప్పం ప్రజలకు మాటిచ్చినట్టుగా ఈరోజు రానే వచ్చింది ఎక్కడో శ్రీశైలం దగ్గర నుండి కుప్పం వరకు సుమారుగా 750 కిలోమీటర్లు కృష్ణమ్మ జలాలు కుప్పంకు తీసుకురావడం జరిగింది ఇది కుప్పం ప్రజల మీద ఉన్న అభిమానం ప్రేమ మన కుప్పం ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి ఇందుకు కుప్పం ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు చంద్రబాబు నాయుడు గారికి , జేజేలు పలుకుతూ ఎమ్మెల్సీ శ్రీ కంచర్ల శ్రీకాంత్ గారు హంద్రీనీవా కాలవలు దిగి కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు కృష్ణమ్మకు పట్టు వస్త్రాలు సమర్పిస్తూ కాలువలో తెలుగుదేశం శ్రేణులు. రైతులు మహిళలు . చంద్రబాబు నాయుడు గారి ఫోటో చేతపట్టి టిడిపిజెండా పట్టుకొని కాలువలోకేరింతలు కొట్టారు అక్కడ ఆ దృశ్యం పెద్ద జాతర వలె గోచారిం ఇచ్చింది వేల సంఖ్యలో ప్రజలు పార్టీ అభిమానులు రైతులు మహిళలు కాలు దగ్గర చేరి కృష్ణమ్మకు పసుపు కుంకాలుతో పూజలతో కుప్పం నియోజకవర్గంలోకి ఘనంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం గారు కె.వి.పి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు శాంతిపురం మండల అధ్యక్షులు విశ్వనాథ నాయుడు . టిడిపి సీనియర్ నాయకులు గోని వారి శ్రీనివాసులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో రైతులు మహిళలు అభిమానులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది